నమస్తే తెలంగాణ

# రండి.. ప్రభుత్వ కాలేజీల్లో చేరండి

- డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్ల కోసం అధ్యాపకుల క్యాంపెయిన్
- ప్రైవేటు కాలేజీలకు దీటుగా ప్రణాళికబద్ధంగా ప్రచారం

హైదరాబాద్, మే 20 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లను పెంచేందుకు లెక్చరర్లు నడుం బిగించారు. రెగ్యులర్ అధ్యాపకులతోపాటు, కాంట్రాక్ట్ అధ్యాపకులు సైతం కదం కలిపారు. 'రండి.. ప్రభుత్వ కాలేజీల్లోనే చేరండి..' అంటూ క్యాంపెయిన్ ప్రారంభించారు. ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు అడ్మిషన్లపై ఈ తరహా ప్రచారం చేయగా.. తాజాగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు సైతం ఈ కార్యాచరణలోకి దిగాయి. రాష్ట్రవ్యాప్తంగా 128 డిగ్రీ కాలేజీలున్నాయి. గతంలో ప్రైవేటు జోరులో ఈ కళాశాలలు అడ్మిషన్లు లేక నీరసించాయి. డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్-తెలంగాణ (దోస్త్) వెబ్‌సైట్ రాక, అధ్యాపకుల చొరవ కారణంగా ప్రైవేటు జోరు తగ్గి, ప్రభుత్వ కాలేజీల్లో చేరేవారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గతంలో 20వేల లోపు ఉన్న ప్రవేశాల సంఖ్య ప్రస్తుతం 52,500కు చేరుకుంది.



'రండి.. ప్రభుత్వ కాలేజీల్లోనే చేరండి..' అంటూ క్యాంపెయిన్ నిర్వహిస్తున్న అధ్యాపకులు

### స్వయంప్రతిపత్తి దిశగా..

వసతుల కల్పనలో టాప్‌లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు అటానమస్ హోదాను సాధిస్తున్నాయి. ఇప్పటికే 10 కాలేజీలకు అటానమస్ హోదా ఉండగా.. తాజాగా మరో 4 కాలేజీలు ఆ అర్హతను సాధించాయి. హైదరాబాద్‌లోని ఇందిరాప్రియదర్శిని డిగ్రీ కాలేజీ, ఖమ్మం, నల్లగొండ మహిళా కాలేజీలు, నర్సంపేట డిగ్రీ కాలేజీలు కొత్తగా అటానమస్ హోదాకు అర్హత సాధించాయి. దీనిపై యూజీసీ ఉత్తర్వులు వెలువడాల్సి ఉన్నది. రాష్ట్రంలోని మరో ఆరు డిగ్రీ కాలేజీలు సైతం అటానమస్ దిశగా అడుగులేస్తున్నాయి. గతేడాది అడ్మిషన్లలో అటానమస్ కాలేజీల్లో 84.42 శాతం, ప్రభుత్వ కాలేజీల్లో 65.57శాతం, ప్రైవేట్ కాలేజీల్లో 50.91 శాతం సీట్లు నిండాయి. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ అడ్మిషన్లను మరింతగా పెంచుకునేందుకు అధ్యాపకులు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు.

### న్యాక్ వివరాలు సైతం వెబ్‌సైట్లో..

డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్-తెలంగాణ (దోస్త్) వెబ్‌సైట్‌లో ఈసారి స్వల్ప మార్పులు చేశారు. ఈ ఏడాది కాలేజీల న్యాక్ గుర్తింపు వివరాలను సైతం వెబ్‌సైట్‌లో పొందుపరచనున్నారు. ఇదివరకు కళాశాలల పేర్లు మాత్రమే ఉండగా, ఈ విద్యాసంవత్సరం నుంచి న్యాక్ గుర్తింపు వివరాలను సైతం ప్రత్యేకంగా పొందుపరచనున్నారు. రాష్ట్రంలో 128 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలుండగా, వాటిలో 90కి పైగా న్యాక్ గుర్తింపును కలిగి ఉన్నవే. దీంతో ఆయా కాలేజీల పేరు పక్కన న్యాక్ గ్రేడ్‌ను సైతం ప్రదర్శిస్తారు.

## క్యాంపెయిన్ సాగుతున్నదిలా..

- కళాశాల ప్రత్యేకతలతో కూడిన కరపత్రం ముద్రిస్తున్నారు. కళాశాల, విద్యార్థుల గత విజయాలను దీంట్లో పొందుపరుస్తున్నారు.
- ఇంటర్ సెకండియర్ పరీక్షలు జరిగిన రోజుల్లో పరీక్షా కేంద్రాల వద్ద ఈ కరపత్రాలు పంపిణీ చేశారు.
- జూనియర్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం పూర్తిచేసుకున్న విద్యార్థుల పేర్లు, ఫోన్ నెంబర్లను సేకరించారు. వారికి ఫోన్లు చేసి, ప్రభుత్వ కళాశాలల్లో చేరాలని కోరుతున్నారు.
- వాట్సాప్ గ్రూప్‌ల్లో ప్రభుత్వ కాలేజీల ప్రత్యేకతలను, వసతులను వివరిస్తున్నారు. కొన్ని వీడియోలను తయారుచేసి పోస్ట్ చేస్తున్నారు.
- ప్రభుత్వ కాలేజీల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకుల సహకారంతో విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోనే చేరేలా ప్రోత్సహిస్తున్నారు..
- దోస్త్ నోటిఫికేషన్ రాగానే కోర్సులవారీగా, కాలేజీలవారీగా వివరాలను విద్యార్థులకు చేరవేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

## ప్రభుత్వ కాలేజీల్లో క్వాలిఫైడ్ అధ్యాపకులు



ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోనే అన్నిరకాల వసతులుంటాయి. నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హతలున్న వారే అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. విద్యార్థుల ప్రగతికి ప్రభుత్వ కళాశాలలే తోడ్పాటును అందించగలవు. అడ్మిషన్లు పెంచడం కోసం మా అసోసియేషన్‌తో పాటు అధ్యాపకులు అంతా సమిష్టిగా కృషిచేస్తున్నాం. ఇంటర్ పరీక్షల సమయంలో విద్యార్థులకు కరపత్రాలు పంపిణీ చేసి, పోస్టర్లు వేసి ప్రభుత్వ కాలేజీల్లో చేరాలని కోరాం. వాట్సాప్, సోషల్ మీడియా సేవలను సైతం వినియోగించుకుంటున్నాం. అడ్మిషన్లను పెంచి ప్రభుత్వ కాలేజీలను కాపాడుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తాం.

- సురేందర్‌రెడ్డి, అధ్యక్షుడు,
తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం

నమస్తే తెలంగాణ

కరీంనగర్

ఆదివారం 15 మే 2022 పేజీలు: 16

వాతావరణం గరిష్ఠం 41° కనిష్ఠం 29°


# ఎస్సారార్ కళాశాల అధ్యాపకుల ప్రచారం



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్సారార్ కళాశాల అధ్యాపకులు

గంగాధర, మే 14: కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాల అధ్యాపకులు శనివారం మండలంలోని ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ కళాశాలలో ప్రచారం నిర్వహించారు. కళాశాలలో ఉన్న కోర్సులు, సౌకర్యాల గురించి విద్యార్థులకు వివరించారు. మెరుగైన విద్యా బోధనతో పాటు ఉపాధి, నైపుణ్యం పెంపు కోసం ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 66 ఏళ్ల చరిత్ర కలిగి, న్యాక్ ఏ గ్రేడ్ హోదా, అటానమస్ హోదా పొంది, 29 డిగ్రీ కోర్సులు, 8 పీజీ కోర్సులు, విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా సర్టిఫికెట్ కోర్సులు, ఆధునిక డిగ్రీ కోర్సులైన బీఎస్సీ డాటా సైన్స్, బీకాం బిజినెస్ అనలాటిక్స్, బయోటెక్నాలజీ, మైక్రో బయాలజీ, క్రాప్ ప్రొడక్షన్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అనంతరం కళాశాల అధ్యాపకులతో కలిసి ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు విశ్వప్రసాద్, మల్లారెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారార్ కళాశాలలో చేరండి.!

- వినూత్న ప్రచారానికి దిగిన అధ్యాపక బృందం

నవతెలంగాణ-గంగాధర

ఒకప్పుడు అడ్మిషన్ల కోసం ఆ కళాశాల చుట్టు విద్యార్థులు తిరగగా..ఇప్పుడు మా కళాశాలలో అడ్మిషన్లు తీసుకోండంటూ ఎస్ఆర్ఆర్ కళాశాల అధ్యాపక బృందం విద్యార్థుల చెంతకు చేరి వినూత్న ప్రచారానికి దిగారు. పుట్టగొడుగుల్ల పుట్టుకొచ్చిన ప్రయివేట్ డిగ్రీ కళాశాలల వల్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోక ఢీలా పడుతున్నాయి. దీంతో తమ కళాశాల మనుగడ ప్రశ్నార్థకం కాకుండా అధ్యాపక బృందం కొత్త తరహా ప్రచారానికి తెరలేపారు. వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ అటానామస్ (స్వయం ప్రతిపత్తి) ఎస్సారార్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోవడానికి వీలుగా ఆ కళాశాల అధ్యాపక బృందం కరపత్రాలతో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శనివారం గంగాధర మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ పాఠశాలను సందర్శించి ఇంటర్మీడియేట్ పూర్తైన విద్యార్థులు తమ ఎస్సారార్ కళాశాలలో అడ్మిషన్లు



విద్యార్థులకు కరపత్రాలు అందిస్తున్న అధ్యాపకులు

తీసుకోండంటూ కరపత్రాలను అందించి తమ కళాశాల ప్రత్యేకతలను వివరించారు. ఇంటర్మీడియేట్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ముందస్తుగా ఎస్సారార్ కళాశాల అధ్యాపక బృందం అడ్మిషన్ల కోసం ముమ్మర ప్రచారాన్ని చేపడుతూ ముందుకు సాగుతున్నారు. ఒకప్పుడు ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు లేని సమయంలో ఎస్సారార్ కళాశాలలో సీటు కావాలన్నా, అడ్మిషన్ పొందలన్నా ఇంటర్మీడియేట్‌లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మాత్రమే సాధ్యపడేది. ప్రస్తుతం ఇబ్బడి ముబ్బడిగా పుట్టుకొచ్చిన ప్రయివేట్ డిగ్రీ కళాశాలల వల్ల పోటీ తత్వం పెరిగి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్లు పొందుతున్న విద్యార్థుల సంఖ్య ఘననీయంగా పడిపోయింది. దీంతో చేసేది లేక ఎస్సారార్ అధ్యాపక బృందం అడ్మిషన్ల కోసం తమ ప్రయ త్నాలకు పదును పెట్టింది. కరీంనగర్ జిల్లాలోని అన్ని మం డల కేంద్రాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పర్యటిస్తూ తమ ఎస్సారార్ కళాశాలలో ఉన్న ప్రత్యేకతలు, నాణ్యమైన బోధన, నిష్ణాతులైన అధ్యాపక బృందంతోపాటు అనేక వసతులు ఉన్నాయంటూ విద్యార్థులకు కరపత్రాలు అందించి అడ్మిషన్లు తీసుకోవాని కోరారు. 66 సంవత్సరాల సుధీర్ఘ చరిత్ర గల ఎస్సారార్ కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్‌తోపాటు అటనామస్ హొదా లభించిందని పేర్కొన్నారు. కళాశాలలో 27 డిగ్రీ కోర్సులు, 8 పీజీ కోర్సులతో పాటు విద్యార్థులకు అనుగుణంగా వివిధ సర్టిఫికెట్ కోర్సులు కూడా ఉన్నాయని అధ్యాపక బృందం పేర్కొ ంది. ఈ సందర్భంగా మధురానగర్ ప్రభుత్వ కళాశాల, కొండన్నపల్లి ఆదర్శ పాఠశాలలో ఎస్సారార్ కళాశాల అధ్యాపక బృంద ముద్రించిన గోడ పత్రికలను ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో కలిసి ఎస్సారార్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ విశ్వప్రసాద్, డాక్టర్ ఎం మల్లారెడ్డి, జి సుధాకర్ ఆవిష్కరించారు.

కరీంనగర్ టైమ్స్
ప్రతి క్షణం - ప్రజల పక్షం
తెలుగు దినపత్రిక
కరీంనగర్ జిల్లా . సంపుటి 06. సంచిక 138 బుధవారం 18మే 2022

# ఎస్ ఆర్ ఆర్ కళాశాల అధ్యాపకుల ప్రచారం

## ఎస్ఆర్ఆర్ కళాశాలలో చేరండి

కరీంనగర్ టైమ్స్ సిటి



కరీంనగర్ లోని కళాశాల అధ్యాపకులు మంగళవారం కరీంనగర్ లోని వివిధ ఇంటర్మీడియట్ ఎగ్జామ్ సెంటర్ నందు ప్రచారం నిర్వహించారు. కళాశాలలో సౌకర్యాల గురించి విద్యార్థులకు వివరించారు మెరుగైన విద్యాబోధన తోపాటు ఉపాధి నైపుణ్యం పెంపు కోసం ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం నుండి కళాశాల తెలిపారు ఆధునిక డిగ్రీ కోర్సులు బి ఎస్ సి డేటా సైన్స్, బిజినెస్ అనలిటిక్స్, ఫిషరీస్,క్రాప్ ప్రొడక్షన్ వంటి కొత్త కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రచారంలో జువాలజీ విభాగ అధిపతి పి రాజు మరియు అధ్యాపకులు జె.రమేష్, ఎం మహేందర్, డి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# టీసీఎస్ ఆన్‌లైన్ పరీక్షలో ప్రతిభ



శాతవాహనయూనివర్సిటీ(కరీంనగర్): టీసీఎస్ నిర్వహించిన ఆన్‌లైన్ పరీక్ష, ఇంటర్వ్యూలో ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల బీఎస్సీ ఫైనలియర్ విద్యార్థినులు పి.మేఘన, వి.అక్షిత ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ కె.రామకృష్ణ, టీ ఎస్‌కేసీ కోఆర్డినేటర్ కె.లక్ష్మీనర్సయ్యలు గురువారం తెలిపారు. వీరికి కమ్యూనికేషన్, ఆప్టిట్యూడ్, సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ ఇస్తారని చెప్పారు. అనంతరం విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.హిమబిందు, స్టాఫ్ సెక్రెటరీ ఎ.శ్రీనివాస్, అకాడమిక్ కోఆర్డినేటర్ టి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి సురేందర్‌రెడ్డి, టీఎస్‌కేసీ మెంటార్ డి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారార్ విద్యార్థులకు టీసీఎస్‌లో ఉద్యోగాలు



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

గణేశ్‌నగర్, మే 19: ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో బీఎస్సీ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థినులు పి మేఘన, వి అక్షితలు ప్రముఖ టీసీఎస్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె రామకృష్ణ, టీఎస్‌కేసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె లక్ష్మీనర్సయ్యలు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ టీఎస్‌కేసీ ద్వారా విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, ఆప్టిట్యూడ్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ ఎం హిమబిందు, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ ఎ శ్రీనివాస్, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ టి శంకర్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సురేందర్ రెడ్డి, టీసీకేసీ మెంటర్ డి రాజశేఖర్, డాక్టర్ ఎ సతీశ్ కుమార్, పి రాజు తదితరులు విద్యార్థులను అభినందించారు.

నమస్తే తెలంగాణ

# వీసీకి వినతి



వీసీకి వినతి పత్రం ఇస్తున్న అధ్యాపకుల సంఘం నాయకులు

కమాన్‌చౌరస్తా, మే 18: శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను పీహెచ్‌డీ పరిశోధనా కేంద్రాలుగా గుర్తించాలని వీసీ ప్రొఫెసర్ మల్లేశ్‌కు తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘం బాధ్యులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీసీతో సంఘం బాధ్యులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఉన్న సదుపాయాలపై చర్చించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అనేక నూతన డిగ్రీ, పీజీ కోర్సులు రావడమే కాకుండా, విద్యార్థుల సంఖ్య కూడా పెరిగిందన్నారు. పూర్వ వైభవం సంతరించుకుంటున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను పీహెచ్‌డీ పరిశోధనా కేంద్రాలుగా గుర్తిస్తే విద్యార్థులకు పరిశోధన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా స్థానిక ఎస్సారార్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలను పరిశోధనా కేంద్రాలుగా గుర్తించి, మిగితా కళాశాలలకు వాటి పరిధిలో పరిశోధనకు అవకాశం కల్పించాలని విన్నవించారు. అలాగే, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అర్హత గల అధ్యాపకులకు పీహెచ్‌డీ పర్యవేక్షులుగా అవకాశం కల్పించాలని కోరారు. వీటన్నింటికీ వీసీ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఇక్కడ టీజీసీజీటీఏ ఎస్‌యూ కో–ఆర్డినేటర్ డాక్టర్ మల్లారెడ్డి, సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జీ శ్రీనివాస్, ఏ శ్రీనివాస్, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

Date : 19/05/2022 EditionName : Karimnagar PageNo : Page 10

# పరిశోధన కేంద్రాలుగా గుర్తించాలి



వీసీకి విన్నవిస్తున్న ప్రతినిధులు

శాతవాహనయూనివర్సిటీ(కరీంనగర్): శాతవాహన యూనివర్సిటీ పరిధిలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను పీహెచ్‌డీ పరిశోధన కేంద్రాలుగా గుర్తించాలని వీసీ మల్లేశ్‌కు బుధవారం తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోని సదుపాయాల గురించి చర్చించారు. ఇటీవల కళాశాలల్లో నూతన డిగ్రీ, పీజీ కోర్సులు రావడమే కాకుండా, విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. పూర్వ వైభవం సంతరించుకుంటున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను పీహెచ్‌డీ పరిశోధన కేంద్రాలుగా గుర్తిస్తే విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుందని అన్నారు. ఎస్సారార్, మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను పరిశోధన కేంద్రాలుగా గుర్తించాలని కోరారు. టీజీసీజీటీఏ శాతవాహన విశ్వవిద్యాలయం కో–ఆర్డినేటర్ కె.మల్లారెడ్డి, జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జి.శ్రీనివాస్, ఏ.శ్రీనివాస్, టి.కరుణాకర్ పాల్గొన్నారు.

సాక్షి కరీంనగర్
Thu, 19 May 2022
https://epaper.sakshi.com/c/68116108

నగర్ టైమ్స్

టైమ్స్

గురువారం
19 మే 2022


# పరిశోధన కేంద్రాలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు

కరీంనగర్ టైమ్స్ ,



శాతవాహన పరిధిలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను పి.హెచ్.డి . పరిశోధనా కేంద్రాలుగా గుర్తించాలని శాతవాహన విశ్వవిద్యాలయం వి.సి. ప్రొఫెసర్ సంకసాల మల్లేష్‌కి తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కె. సురేందర్ రెడ్డి ఆధ్వర్యములో సంఘ బాధ్యులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వి.సి.గారితో సంఘబాధ్యులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోగల అనేక సదుపాయాల గురించి చర్చించారు. ఇటీవల ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అనేక నూతన డిగ్రీ మరియు పి.జి కోర్సులు రావడమే కాకుండా, విద్యార్థుల సంఖ్య కూడా గణీయంగా పెరిగిందన్నారు. పూర్వ వైభవం సంతరించుకొంటున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను పిహెచ్.డి. పరిశోధనా కేంద్రాలుగా గుర్తిస్తే విద్యార్థులకు పరిశోధన సౌకర్యాలు అందుబాటులోకి రావడమే కాకుండా, పరిశోధనావకాశాలు విస్తరించగలవన్నారు. స్థానిక ఎస్. ఆర్. ఆర్. డిగ్రీ కళాశాల ,మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలను పరిశోధనా కేంద్రాలుగా గుర్తించి, మిగితా కళాశాలలన్నింటిని వాటి పరిధిలో పరిశోధనకు అవకాశం కల్పించాలన్నారు. అదే విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అర్హతగల అధ్యాపకులందరికి పి.హెచ్.డి పర్యవేక్షులుగా అవకాశం కల్పించాలని కోరారు. వీటన్నింటికీ వి.సి.గారు సానుకూలంగా స్పందించనట్లు వారు తెల్పారు. వినతి పత్రం సమర్పించిన వారిలో టి జి సి జి టి ఎ శాతవాహన విశ్వవిద్యాలయం కోఆర్డినేటర్ డా. కె. మల్లారెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డా. జి.శ్రీనివాస్, డా.ఎ.శ్రీనివాస్, టి.కరుణాకర్ ఉన్నారు.

ఈనాడు
కరీంనగర్
గురువారం ఏప్రిల్ 28, 2022 5

# పరిశోధనపై ఆసక్తితో సత్ఫలితాలు

**శాతవాహన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే:** కామర్స్ విద్యార్థులు పరిశోధనలపై ఆసక్తి పెంచుకుని వ్యాపార, పారిశ్రామిక రంగం, సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపాలని శాతవాహన విశ్వవిద్యాలయం కామర్స్, మేనేజ్‌మెంట్ విభాగం ప్రిన్సిపల్ డాక్టర్ డి.హరికాంత్ అన్నారు. బుధవారం ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం నిర్వహించిన పరిశోధన పద్ధతులపై ఒక రోజు కార్యశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పరిశోధనలపై అవగాహన, ఆసక్తి ఉంటే అద్భుత ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందన్నారు. సామాజిక వికాసం అందరి బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. ప్రయోగ పరిజ్ఞానం ఆర్జించాలని సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామకృష్ణ మాట్లాడుతూ.. డిగ్రీ స్థాయిలో పరిశోధన పద్ధతులను ఒక సబ్జెక్టుగా నిర్దేశించడం వలన విద్యార్థులు ఆర్థిక, సామాజిక, మార్కెటింగ్, మానవ వనరులకు సంబంధించిన అంశాలపై లోతుగా అధ్యయనం చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇందులో కామర్స్ విభాగాధిపతి డాక్టర్ లక్ష్మీపతి, వక్తలు డాక్టర్ టి.లావణ్య, డాక్టర్ హర్‌జ్యోత్ కౌర్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ హిమబిందు, కార్యశాల సమన్వయకర్తలు డాక్టర్ ఎం.మల్లారెడ్డి, ప్రసాద్, నారాయణ, చంద్రమౌళి, ఓదేలు కుమార్ పాల్గొన్నారు.



కార్యశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ హరికాంత్

TET Spl. BATCH
అడ్మిషన్లు జరుగుచున్నవి
ఆఫర్ ఫీ 2999/-
ENGLISH MEDIUM BATCH కూడా కలదు
శ్రీ వికాస్ అకాడమి కరీంనగర్ 9640355601

GROUP-I PRELIMS
GROUP 2 & 3
ప్రత్యేక బ్యాచ్ ప్రారంభం
భారీ ఆఫర్ 3 Days
27/4, 28/4 & 29/4
Fee: 5999/- only
శ్రీ వికాస్ అకాడమి కరీంనగర్ 9640355601

# నమస్తే తెలంగాణ

# కరీంనగర్

గురువారం 28 ఏప్రిల్ 2022 పేజీలు: 16

వాతావరణం గరిష్ఠం $40^{0}$ కనిష్ఠం $27^{0}$


## విద్యార్థులు పరిశోధనపై ఆసక్తిని పెంచుకోవాలి

**ఎస్‌యూ ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరికాంత్**




మాట్లాడుతున్న డాక్టర్ హరికాంత్

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 27 : కామర్స్ విద్యార్థులు పరిశోధనపై ఆసక్తి పెంచుకొని, వ్యాపార, పారిశ్రామిక రంగం, సమాజం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు పరిష్కార మార్గాలను చూపాలని శాతవాహన విశ్వవిద్యాలయం కామర్స్, మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్, కామర్స్ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ డీ హరికాంత్ పేర్కొన్నారు. ఎస్సారార్ కళాశాల కామర్స్ విభాగం నిర్వహించిన పరిశోధనపై ఒక రోజు వర్క్‌షాప్‌నకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీకాం విద్యార్థులు వ్యాపార, పారిశ్రామిక రంగంలో వస్తున్న మార్పులను నిశితంగా పరిశీలించాలన్నారు. ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ, డిగ్రీ స్థాయిలోనే పరిశోధనా పద్ధతులను సబ్జెక్టుగా నిర్దేశించడంతో విద్యార్థులు ఆర్థిక, సామాజిక, మార్కెటింగ్, మానవ వనరులకు సంబంధించిన అంశాలపై లోతుగా అధ్యయనం చేయవచ్చన్నారు. వర్క్‌షాప్ డైరెక్టర్, కామర్స్ విభాగాధిపతి భిక్షపతి మాట్లాడుతూ ఈ కార్యశాల విద్యార్థుల పరిజ్ఞానాన్ని, నైపుణ్యతను మరింత పెంచుతుందన్నారు. కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కామర్స్ విభాగాధిపతి డాక్టర్ టీ లావణ్య, జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కామర్స్ విభాగాధిపతి, ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ హర్జోత్ కౌర్ ప్రతిచయన, దత్తాంశ సేకరణ పద్ధతులు, దత్తాంశ విశ్లేషణ, నివేదిక తయారీపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హిమబిందు, అధ్యాపకులు టీ లావణ్య, హర్జోత్ కౌర్, భిక్షపతి, మల్లారెడ్డి, ఏ ప్రసాద్, నారాయణ, చంద్రమౌళి, ఓదెలు కుమార్, లక్ష్మీనర్సయ్య, సతీశ్, నర్మద, రాములు, మల్లేశం, రాములు, రాజు, పూర్ణచందర్, రమేశ్, ఆంజనేయులు, ప్రేమ్‌చంద్ పాల్గొన్నారు.

యని దవాదాయ శాఖ ఉమ్మడి జిల్లా సహాయ కమి లొపు అందించాలని సూచించారు.

# పరిశోధనలపై ఆసక్తి పెంచుకోండి

**శాతవాహన యూనివర్సిటీ(కరీంనగర్):** కామర్స్ విద్యార్థులు పరిశోధనలపై ఆసక్తి పెంచుకొని, వ్యాపార, పారిశ్రామిక రంగాలు, సమాజం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు పరిష్కార మార్గాలను చూపాలని శాతవాహన విశ్వవిద్యాలయం కామర్స్, మేనేజ్‌మెంట్ విభాగ ప్రిన్సిపాల్, కామర్స్ విభాగ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డి.హరికాంత్ అన్నారు. ఎస్సారార్ కళాశాల కామర్స్ విభాగం బుధవారం నిర్వహించిన పరిశోధన పద్ధతులపై ఒక రోజు కార్యశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. పరిశోధన పద్ధతులను బీకాం విద్యార్థులు డిగ్రీ స్థాయిలోనే చదవడం సువర్ణావకాశమని పేర్కొన్నారు. ప్రాక్టికల్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో వస్తున్న మార్పులను నిశితంగా పరిశీలించాలని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ హిమబిందు, రిసోర్స్‌పర్సన్స్ లావణ్య, హర్జోత్‌కౌర్, భిక్షపతి, మల్లారెడ్డి, ప్రసాద్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.




**మాట్లాడుతున్న హరికాంత్**

సాక్షి Thu, 28 April 2022
https://epaper.sakshi.com/c/67704609

# లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ సర్టిఫికెట్లు అందజేత



**సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులు**

**శాతవాహనయూనివర్సిటీ:** ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని శాత వాహన గ్రంథాలయంలో నిర్వహించిన 'సర్టిఫికెట్ కోర్స్ ఇన్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్' మూడో బ్యాచ్ శిక్షణ పూర్తయిన విద్యార్థులకు శనివారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కలువకుంట రామకృష్ణ, హెచ్‌సీయూ విశ్రాంత గ్రంథాలయాధికారి ఈ.రామారెడ్డి సర్టిఫికెట్లు అందించారు. ఈకార్యక్రమంలో ముదుగంటి సుధాకర్‌రెడ్డి, ఎస్సారార్ గ్రంథాలయాధికారి సురేందర్, జగిత్యాల ఎస్‌కేఎన్ఆర్ గ్రంథాలయాధికారి జి.కృష్ణారెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలి

**సమాచారశాఖ ఉపసంచాలకులు ఎన్.వెంకటేశ్వర్‌రావు**




మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రావు

**కరీంనగర్ టౌన్, జనవరి 30:** స్వయం ఉపాధి దిశగా యువత ముందుకుసాగాలని, సొంత ఆలోచనలతో స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని సమాచార శాఖ ఉపసంచాలకులు ఎన్.వెంకటేశ్వర్‌రావు అన్నారు. స్థానిక ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో రెండు రోజులు కొనసాగిన యువ పారిశ్రామికవేత్తల అవగాహన శిక్షణ శిబిరం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పోటీ ప్రపంచంలో ప్రతిభా సామర్థ్యాలకు కొదవలేదని, యువతకు పుష్కలమైన ఉద్యోగావకాశాలున్నాయని అన్నారు. అనంతరం ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ మాట్లాడుతూ విద్యతోపాటు ఉపాధి అవకాశాల గురించి ఆలోచించేందుకు ఈ సదస్సు దోహదపడుతుందన్నారు. చిన్న చిన్న పరిశ్రమలతోనే పెద్ద పెద్ద విజయాలు సాధించవచ్చన్నారు. నైపుణ్యం పెంచుకుంటే పరిశ్రమలు స్థాపించవచ్చని, స్థాపించిన పరిశ్రమల్లో పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగవచ్చని అన్నారు. దేశంలోని పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలను స్ఫూర్తిగా తీసుకోవాల న్నారు. బ్యాంకులు అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చార్టెర్డ్ అకౌంటెంట్లు రఘువీర్ రె డ్డి, ఆంజనేయులు, సదస్సు కో-ఆర్డినేటర్ హిమబిందు, డాక్టర్ ఎ.సతీశ్, వై.సత్యనారాయణ, యువ పారిశ్రామికవేత్త ఎన్ వీవై గిరి బాబు,దీప, కృష్ణ, మహర్షి, ఖలీమొద్దీన్ పాల్గొన్నారు.

# ఉపాధి దిశగా యువత ముందడుగు

- సమాచార శాఖ ఉప సంచాలకుడు వెంకటేశ్వర్‌రావు

**కరీంనగర్ అర్బన్:** స్వయం ఆలోచన చేయడం తోనే స్వయం ఉపాధి అవకాశాలు మెరుగు పడుతాయని, ఉపాధి దిశగా యువత ముందడుగు వేయాలని సమాచార శాఖ ఉప సంచాలకుడు వెంకటేశ్వర్‌రావు అన్నారు. స్థానిక ఎస్సారార్ కళాశాలలో బుధవారం నిర్వహించిన రెండు రోజుల యువ పారిశ్రామిక వేత్తల అవగాహన శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. పోటీ ప్రపంచంలో ప్రతిభా సామర్థ్యాలకు కొదవ లేదన్నారు. యువతకు పుష్కలమైన ఉద్యోగ అవకాశాలున్నాయన్నారు. యువత లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో చదివి విజయాన్ని సాధించాలని సూచించారు. విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం చూడకుండా ఉండేందుకు స్వయం ఉపాధి అవకాశాలను మెరగు పర్చుకోవాలని అన్నారు. యువతకు వ్యాపారాత్మక నైపుణ్యాలకు తగిన శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వ కళాశాలల్లో స్వయం ఉపాధి కోసం పారిశ్రామిక శిక్షణ సదస్సులు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యతోపాటు ఉపాధి అవకాశాల విస్తృతీకరణకు ఆలోచించే దిశగా ఈ సదస్సు ఎంతగానో దోహదపడుతుందన్నారు. చిన్నచిన్న పరిశ్రమలతోనే పెద్ద పెద్ద విజయాలు సాధించవచ్చని తెలిపారు. దేశంలో పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. బ్యాంకుల అందించే రుణాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ అకౌంట్ రఘువీరరెడ్డి, ఆంజనేయులు, సదస్సు కోఆర్డినేటర్ హిమబిందు, డాక్టర్ సతీశ్, సత్యనారాయణ, యువ పారిశ్రామిక వేత్త ఎస్‌వీవై గిరిబాబు, దీప, కృష్ణ,మహర్షి, ఖలీమొద్దీన్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రావు

# స్వీయ ఆలోచనలతో స్వయం ఉపాధి..

- సమాచార శాఖ ఉపసంచాలకుడు ఎన్ వెంకటేశ్వర్‌రావు

**కార్పొరేషన్, నమస్తే తెలంగాణ:** స్వీయ ఆలోచనలతో స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయనీ, స్వయం ఉపాధి దిశగా యువత ముందడుగు వేయాలని సమాచార శాఖ ఉప సంచాలకుడు ఎన్. వెంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించిన రెండు రోజుల యువ పారిశ్రామిక వేత్తల అవగాహన శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. పోటీ ప్రపంచంలో ప్రతిభా సామర్థ్యాలకు కొదువ లేదనీ, యువతకు పుష్కలమైన ఉద్యోగావకాశాలున్నాయన్నారు. అపజయాల నుంచే విజయం లభిస్తుందనీ, విద్యార్థులు ప్రభుత్వోద్యోగాలు రాకుంటే నిరుత్సాహపడకుండా స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు విద్యార్థులు యోగా సాధన చేయాలన్నారు. మనస్సును ప్రశాంతంగా ఉంచుకునేందుకు కొంత సమయం వినోదాలకు కేటాయించుకోవాలని సూచించారు. నిగూఢంగా దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీసి పదును పెట్టాలన్నారు. యువతకు వ్యాపారత్మక నైపుణ్యాలకు తగిన శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వ కళాశాలల్లో స్వయం ఉపాధి కోసం పారిశ్రామిక శిక్షణ సదస్సులు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే రామకృష్ణ మాట్లాడుతూ, విద్యతోపాటు ఉపాధి అవకాశాల విస్తృతీకరణ కోసం ఆలోచించే దిశగా ఈ సదస్సు ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. చిన్న చిన్న పరిశ్రమలతోనే పెద్ద పెద్ద విజయాలు సాధించవచ్చన్నారు. దేశంలోని పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలను స్ఫూర్తిగా తీసుకొని, ముందుకు సాగాలన్నారు. బ్యాంకులు అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ అకౌంటెంట్లు రఘువీర్‌రెడ్డి, ఆంజనేయులు, సదస్సు కోఆర్డినేటర్ హిమబిందు, డాక్టర్ ఏ సతీశ్, వై. సత్యనారాయణ, యువ పారిశ్రామిక వేత్త గిరిబాబు, దీప, కృష్ణ, మహర్షి, కలీమొద్దీన్, 150 మంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సమాచార శాఖ ఉపసంచాలకుడు ఎన్. వెంకటేశ్వర్‌రావు



హాజరైన అధ్యాపకులు, విద్యార్థులు

7:52 AM ... 4G VoLTE

NAVA KNR



# చట్టాల అమలు కోసం యువత కృషి చేయాలి

- లోక్‌సత్తా ఉద్యమ సంస్థ నాయకుడు శ్రీనివాస్
- తీగలగుట్టపల్లిలో ఎన్ఎస్ఎస్ శిబిరం



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

నవతెలంగాణ-కరీంనగర్ రూరల్

వినియోగదారుల చట్టాల అమలు కోసం యువత కృషి చేయాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ నాయకుడు నరెద్ల శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని తీగలగుట్టపల్లిలో ఎస్ఆర్ఆర్ కాలేజీ విద్యార్థుల ఆధ్వర్యంలో చేపట్టిన శీతకాలం శిబిరం రెండో రోజుకు చేరుకుంది. ఈ శిబిరం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అవగాహన, క్రియాశీ లత, స్ఫూర్తిదాయక లక్షణాలతో కూడిన వ్యక్తిత్వ వికాసానికి ఎన్ఎస్ఎస్ శిబిరాలు వేదికగా పనిచేస్తాయని అన్నారు. అన్నా హజారే వంటి స్ఫూర్తిదాయక సామాజిక కార్యకర్త ద్వారా ఎంతో నేర్చుకోవచ్చని అన్నా రు. మోసపూరిత పద్ధతుల్లో వ్యాపా రాలు చేసి, వినియోగదారుల సం రక్షణ కోసం విజ్ఞానాన్ని, జీవన నైపుణ్యాలను అలవర్చుకోవాలన్నారు. అనంతరం సభాధ్యక్షత వహించిన ఎస్ఆర్ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూ యువత సమాజం కోసం ఆలోచించాలని, నిస్వార్థ సేవకులుగా ఎన్ఎస్ఎస్ వాలీంటర్లు ఎదగాలని పిలుపునిచ్చారు. వినియోగదారుల రక్షణ కోసం చేసే ఉద్యమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలన్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వాసాల వరప్రసాద్, ప్రదీప్ శ్రవణ్, ప్రసాద్‌ల సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన శ్రమదానంలో ఎస్ఆర్ఆర్ కళశాల వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. తీగలగుట్టపల్లి గ్రామంలోని అమ్మగుడి పరిసర ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. చంద్రాపురి కాలనీలో స్వచ్ఛభారత్ ప్రచారాన్ని నిర్వహించారు. అమరవీరుల, మహాత్ముల త్యాగాలకు గుర్తుగా రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ శిబిరంలో వైస్ ప్రిన్సిపాల్ హిమబిందు, అధ్యాపకులు , వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ఆంక్షల అమలు గడువు పెంచాలి

- టీడీపీ కరీంనగర్ జిల్లా అంబటి జోజిరెడ్డి

నవతెలంగాణ-భగత్‌నగర్

కరీంనగర్ జిల్లాలో ఫిబ్రవరి 1 నుంచి అమలు చేయనున్న హెల్మెట్‌ధారణను స్వాగతించడంతో పాటు ఆంక్షల అమలు గడువును పెంచాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా అమలు చేసేందుకు ఈ-చలాన్ విధానాన్ని అమలుల్లోకి తీసుకురావడంతో ప్రజలకు ఉపయోగం ఉంటుందని పేర్కొన్నారు. అయితే ట్రాఫిక్ నిబంధనలపై దృష్టి సారించిన పోలీసు యంత్రాంగం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల సంఖ్యతో రద్దీ తీవ్రమవుతున్నప్పటికీ పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నట్టు పేర్కొన్నారు. రోడ్ల పక్కన ఉన్న ఆక్రమణల [illegible] వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలను చూపి[illegible] ట్రాఫిక్ సమస్యకు కారణమవతున్నట్టు తెలిపా[illegible] కమిషనర్ ట్రాఫిక్ నిబంధనలతో పాటు [illegible] సారించాలని పేర్కొన్నారు. ప్రజలను ఇబ్బందులకు [illegible]ండా ఆంక్షల అమలును కొన్ని రోజుల పాటు పొడగించడంతో పాటు [illegible]

### సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

### పౌర హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

# యువ పారిశ్రామిక వేత్తలవ్వాలి

- శాతవాహన రిజిస్ట్రార్ ఉమేష్‌కుమార్



మాట్లాడుతున్న రిజిస్ట్రార్ ఉమేష్‌కుమార్

**శాతవాహనయూనివర్సిటీ:** విద్యార్థులు ప్రణాళిక ప్రకారం శ్రమించి ముందుకెళ్తే యువ పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుతారని, స్వీయ ప్రేరణ, నైపుణ్యాలతోనే అనేక ఉపాధి మార్గాలు లభిస్తాయని శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యూ.ఉమేష్‌కుమార్ అన్నారు. కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాలలో మంగళవారం జరిగిన పారిశ్రామిక వేత్తల సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇలాంటి పారిశ్రామిక శిక్షణ కార్యక్రమాలు యువతకు ప్రేరణ కలిగిస్తాయని, వివిధ వక్తల సూచనలతో స్ఫూర్తి పొందుతూ కొత్త ఆలోచనలు కలిగిస్తాయని తెలిపారు. సెంటర్ ఫర్ ఇంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ రిజిస్ట్రార్ ఎన్.శ్రీలక్ష్మీ మాట్లాడుతూ దేశంలో యువశక్తి అపారమని, అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. సభాధ్యక్షుడు కలవకుంట రామకృష్ణ మాట్లాడుతూ యువత ప్రతిభ సామర్థ్యాలకు ఆకాశమే హద్దనీ, సమాజానికి అవసరమైన పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా సఫలమవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త గిరిబాబు, డాక్టర్ మనోహర్, హిమబిందు, అనంతుల సతీశ్‌కుమార్, డాక్టర్ ఆడేపు శ్రీనివాస్, ఉమామహేశ్వరీ, ఓదేలుకుమార్, చంద్రయ్య, కిశోర్, ముత్తెన్న, రాజు, మల్లారెడ్డి, అర్చన, మహిపాల్, భాస్కర్ ప్రమోద్, వై.సత్యనారాయణ, బిక్షపతి, నర్సయ్య, నారాయణ, బాలరాజు, ఎన్‌సీసీ కేడెట్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

# 'యువ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి'



మాట్లాడుతున్న శాతవాహన వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఉమేశ్‌కుమార్

**ముకరంపుర:** విద్యార్థులు కష్టపడితే యువ పారిశ్రామికవేత్తలుగా ఎదగవచ్చని శాతవాహన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య ఉమేశ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో నిర్వహిస్తున్న రెండు రోజుల యువ పారిశ్రామికవేత్తల శిక్షణ శిబిరం అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు యువతకు ప్రేరణ, స్ఫూర్తినిస్తాయని తెలిపారు. సెంటర్ ఫర్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ హైదరాబాద్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్. శ్రీలక్ష్మి మాట్లాడుతూ, భారతదేశంలో యువశక్తి అపారమనీ, యువత అవకాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. డాక్టర్ కలువకుంట రామకృష్ణ, పారిశ్రామికవేత్త గిరిబాబు, వర్సిటీ అధ్యాపకుడు డాక్టర్ మనోహర్ మాట్లాడారు. సదస్సు కో ఆర్డినేటర్ హిమబిందు, డాక్టర్ అనంతుల సతీశ్‌కుమార్, స్టాఫ్ క్లబ్ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్, ఉమామహేశ్వరి, డాక్టర్ ఓదెలుకుమార్, చంద్రయ్య, కిశోర్, ముత్తెన్న, రాజు, మల్లారెడ్డి, అర్చన, మహిపాల్, భాస్కర్, ప్రమోద్, సత్యనారాయణ, డాక్టర్ భిక్షపతి, నర్సయ్య, నారాయణ, బాలరాజు, ఎన్‌సీసీ కెడెట్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యంతోనే ఉపాధి కల్పన



శాతవాహన రిజిస్ట్రార్‌ను సత్కరిస్తున్న అధ్యాపక బృందం

**శాతవాహన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే:** స్పష్టమైన లక్ష్యం దిశగా ప్రణాళికతో ముందుకెళ్తే యువత ఉపాధి కల్పించే స్థాయికి ఎదుగుతారని శాతవాహన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఉమేశ్ కుమార్ అన్నారు. మంగళవారం ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న పారిశ్రామిక వేత్తల శిక్షణ శిబిరం, అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శిక్షణ నైపుణ్యం కల్పించడంతో పాటు ప్రేరణగా నిలుస్తుందన్నారు. కొత్త పరిశ్రమల స్థాపనకు నూతన ఆలోచనలు పునాదిగా నిలుస్తాయని తెలిపారు. సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ హైదరాబాద్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్.శ్రీలక్ష్మి మాట్లాడుతూ దేశంలో యువ శక్తి అపారమని, అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువత సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్ర ఇంక్యుబేటర్ పరిశ్రమలను నెలకొల్పడానికి మార్గనిర్దేశనం చేస్తుందని చెప్పారు. వనరుల కల్పన, పారిశ్రామిక ఉత్పత్తుల మార్కెటీకరణకు అనేక అవకాశాలను కల్పిస్తుందన్నారు. సభాధ్యక్షులు, ప్రిన్సిపల్ డాక్టర్ కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూ యువత ప్రతిభా సామర్థ్యాలకు ఆకాశమే హద్దుగా ఉండాలన్నారు. అధునాతన ఈ కామర్స్ వ్యాపార విస్తరణలో ప్రభంజనం సృష్టిస్తున్న సంస్థలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పారిశ్రామికవేత్త గిరిబాబు మాట్లాడుతూ ఆత్మస్థైర్యం, అంకిత భావం, నైపుణ్యం విజయానికి కారణమని వివరించారు. కార్యక్రమంలో శాతవాహన విశ్వవిద్యాలయం ప్లేస్‌మెంటు అధికారి మనోహర్, సదస్సు సమన్వయకర్త హిమబిందు, ఐక్యూ ఏసీ సమన్వయకర్త అనంతుల సతీష్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐడియాలే ఇండస్ట్రీలకు పునాది

## శాతవాహన వర్సిటీ రిజిస్ట్రార్ ఉమేశ్ కుమార్

**కరీంనగర్ ఎడ్యుకేషన్, వెలుగు:** కొత్త ఆలోచనలే పరిశ్రమల ఏర్పాటుకు పునాదిగా నిలుస్తాయని శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఉమేశ్ కుమార్ అన్నారు. మంగళవారం ఎస్ఆర్ఆర్ డిగ్రీ, పీజీ కాలేజీలో ప్రిన్సిపల్ రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన యువ పారిశ్రామిక వేత్తల శిక్షణా శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టూడెంట్లు ప్రణాళికబద్ధంగా శ్రమిస్తే యువ పారిశ్రామిక వేత్తలుగా ఎదగొచ్చన్నారు. బ్యాంకులు రుణాలను సులభతరం చేశాయని, ఐడియాలుంటే ఎంకరేజ్‌మెంట్ ఉంటుందన్నారు. సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (హైదరాబాద్) రిజిస్ట్రార్ మాట్లాడుతూ దేశంలో యువశక్తి అపారమని, అవకాశాలు అందిపుచ్చుకోవాలని సూచించారు. తెలంగాణ ఇంక్యుబేటర్ పరిశ్రమల్ని నెలకొల్పేందుకు ప్రోత్సాహం అందిస్తుందన్నారు. వనరుల కల్పన, పారిశ్రామిక ఉత్పత్తుల మార్కెటీకరణకు అవకాశం ఇస్తుందని చెప్పారు. ఎస్ఆర్ఆర్ కాలేజీ ప్రిన్సిపల్ రామకృష్ణ మాట్లాడుతూ యువతలో ప్రతిభ ఢోకాలేదని, ఈ-కామర్స్ వ్యాపార విస్తరణలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సదస్సు కోఆర్డినేటర్ హిమబిందు, ఐక్యుఏసీ సమన్వయ కర్త సతీష్ కుమార్, స్టాఫ్ క్లబ్ కార్యదర్శి డాక్టర్ ఆడెపు శ్రీనివాస్, ఇంగ్లీష్ లెక్చరర్ శోభారాణి, ఉమా మహేశ్వరి, ఓదెలు కుమార్, చంద్రయ్య, కిశోర్, ముత్తెన్న రాజు, మల్లారెడ్డి, అర్చన, మహిపాల్, భాస్కర్, ప్రమోద్, బాలరాజు పాల్గొన్నారు.



సదస్సులో శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఉమేశ్ కుమార్

# సృజనాత్మక వైఖరుల అభివృద్ధికి భౌతికశాస్త్రం దోహదం

**శాతవాహన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే:** విజ్ఞానశాస్త్రం కోసం ప్రజలు, ప్రజల కోసం సైన్స్ అనే నినాదంతో విద్యార్థుల్లో సృజనాత్మక వైఖరుల అభివృద్ధికి అధ్యాపకులు కృషి చేయాలని కొచ్చిన్ విశ్వవిద్యాలయం ఆచార్యులు అనంతకృష్ణన్ పిలుపునిచ్చారు. శనివారం ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో భౌతికశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. మానవాళి ప్రగతిలో భౌతికశాస్త్రం పాత్ర ప్రముఖమైనదన్నారు. భౌతికశాస్త్రం ప్రయోగాలు సంక్లిష్టత నుంచి సౌలభ్యం దిశగా సృజనాత్మక ఆలోచనలతో సాగాలని సూచించారు. ప్రదర్శన, ప్రయోగాత్మకంగా పలు అంశాలను వివరించారు. ఎన్ఐటీ వరంగల్ ఆచార్యులు సాయి ప్రసాద్ మాట్లాడుతూ.. వ్యతికరణం, వివర్తనం, దృగ్విషయాలు, లేజర్ కిరణాల వినియోగం ఆధునిక రీతులు అనే అంశాలపై ప్రసంగించారు. సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ మాట్లాడుతూ.. నిత్యజీవితంలో భౌతికశాస్త్రం ప్రయోగాలను సులభతరం చేసేందుకు తోడ్పడుతుందన్నారు. కేయూ ఆచార్యులు వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. కాంతిచర్యలు, ద్రవ్యరాశి, ఎలక్ట్రాన్ స్పిన్ రెజనెన్స్, అనుధార్మిక, అయస్కాంత విచలనాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సమన్వయకర్త సత్యనారాయణ, అఖిల భారత భౌతికశాస్త్ర అధ్యాపక సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ రావు, ఆచార్య సావిత్రి, కృష్ణ ప్రసాద్, షకూర్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆవిష్కరణలతోనే సాంకేతిక విప్లవం

- కొచ్చిన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అనంతకృష్ణన్

**శాతవాహనయూనివర్సిటీ:** నూతన ఆవిష్కరణలతోనే సాంకేతిక విప్లవానికి నాందిపలకవచ్చని కేరళలోని కొచ్చిన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అనంతకృష్ణన్ అన్నారు. మానవాళి అభివృద్ధిలో పరిశ్రమలు, నిత్యజీవితం, రక్షణరంగం, సమాచార, రవాణావ్యవస్థలో భౌతికశాస్త్రం పాత్ర కీలకమన్నారు. కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాలలో శనివారం భౌతికశాస్త్రంపై ఒక్క రోజు సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 'సైన్స్ కోసం ప్రజలు.. ప్రజల కోసం సైన్స్' అనే నినాదంతో విద్యార్థుల్లో సృజనాత్మకతను వృద్ధి చేయాలన్నారు. భౌతికశాస్త్ర ప్రయోగాలు సంక్లిష్టం నుంచి సౌలభ్యం వైపు సాగేలా ఆవిష్కరణలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఎన్ఐటీ వరంగల్ ప్రొఫెసర్ ఆర్.ఎల్.ఎన్ సాయిప్రసాద్ లేజర్ కిరణాల వినియోగంపై అవగాహన కలిగించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.రామకృష్ణ, రాజేశ్వర్‌రావు, సావిత్రి, కృష్ణప్రసాద్, శుకూర్, రామచంద్రం, కిరణ్‌కుమార్, సుహాసిని, అర్చన, హిమబిందు, ఉమ, రాజు, సురేందర్‌రెడ్డి, ఆడెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**మాట్లాడుతున్న అనంతకృష్ణన్**

# మహిళా సాధికారతకు పునాది.. విద్య

**శాతవాహనయూనివర్సిటీ:** మహిళా సాధికారతకు పునాది విద్య అని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని రూరల్ ఏసీపీ ఉషారాణి అన్నారు. ఎస్సారార్ కళాశాలలో గురువారం నిర్వహించిన ముందస్తు మహిళాదినోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యతోనే మహిళల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఉన్నత విద్యను అభ్యసించి వివిధ రంగాల్లో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు సమస్యల పట్ల అవగాహన ఏర్పర్చుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఆత్మన్యూనత భావాన్ని వీడి ఆత్మస్థైర్యాన్ని కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ హిమబిందు, సుహాసిని, శారద, అర్చన, మంజుల, లక్ష్మీప్రసన్న, కృష్ణవేణి, సునీత, విజయలక్ష్మి, రాధ, విద్యార్థినులు పాల్గొన్నారు.




**మాట్లాడుతున్న రూరల్ ఏసీపీ ఉషారాణి**




కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రావీణ్య

# ఆత్మవిశ్వాసం, అంకితభావంతో విజయం

**శాతవాహన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే :** విజయం సాధించాలంటే ఆత్మవిశ్వాసం, చేసే పనిలో అంకితభావంతో పాటు సమయపాలన అవసరమని ఎన్నికల ప్రత్యేకాధికారి పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం స్థానిక ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీ పరీక్షల శిక్షణ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విషయ పరిజ్ఞాన ఆర్జనలో ఏకాగ్రత అవసరమని చెప్పారు. దినపత్రికల పఠనం, నోట్సు రాసుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణ విజయ సాధనకు సులభ పద్ధతులు లేవని గ్రహించాలన్నారు. కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం అధ్యక్షులు ఉమామహేశ్వరి, వైస్ ప్రిన్సిపల్ హిమబిందు, సుహాసిని, స్టాఫ్ క్లబ్ కార్యదర్శి ఆడెపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఉద్యోగులకు సాంకేతిక నైపుణ్యం తప్పనిసరి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్సారార్ ప్రిన్సిపల్

**శాతవాహన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే :** కళాశాల విద్యాశాఖలో నూతనంగా ఆధునికీకరణ, సాంకేతికత చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ఉద్యోగులు ఆయా అంశాల్లో నైపుణ్యం అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందని ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఎస్సారార్‌లో నిర్వహించిన ఆరు జిల్లాల డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు, బోధనేతర సిబ్బందికి కళాశాల నిర్వహణ, సమాచార వ్యవస్థ అనే అంశంపై ప్రారంభమైన కార్యశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న రోజుల్లో విద్యార్థులకు ఆన్‌లైన్‌లోనే ధ్రువపత్రాలు, కళాశాల సమగ్ర సమాచారం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. కార్యాలయ నిర్వహణ డిజిటలీకరణ ద్వారా జరుగనుందన్నారు. కళాశాల విద్యాశాఖ ఐటీ అధికారి నవీన్ చందర్ రాజు మాట్లాడుతూ.. బోధనేతర సిబ్బందికి ఆధునిక సాంకేతికతను అందించేందుకు కళాశాల విద్యాశాఖ ప్రణాళిక చేపట్టిందన్నారు. ఎక్స్‌ట్రీం ఇన్‌ఫార్మాటిక్స్ డైరెక్టర్ కె.నాగేందర్ పలు అంశాలను ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ సతీశ్‌కుమార్, డాక్టర్ శ్రీనివాస్, భిక్షపతి పాల్గొన్నారు.

# సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

- ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ

**శాతవాహనయూనివర్సిటీ(కరీంనగర్):** కళాశాల విద్యాశాఖ నూతనంగా ఆధునికీకరణ, సాంకేతికీ కరణ చేస్తున్న క్రమంలో ఉద్యోగులంతా నైపుణ్యాలను అభ్యసించాలని ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్సారార్ కళాశాలలో నిర్వహించిన 6 జిల్లాల డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లకు, బోధనేతర సిబ్బందికి 'కళాశాల నిర్వహణ-సమాచార వ్యవస్థ' అనే అంశంపై జరిగిన వర్క్‌షాప్‌కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యార్థుల సర్టిఫికెట్లు, కళాశాల పూర్తి సమగ్ర సమాచారం ఆన్‌లైన్‌లోనే ఇస్తారని, అందుకు కావాల్సిన నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. కళాశాల విద్యాశాఖ ఐటీ అధికారి నవీన్‌చందర్‌రాజు మాట్లాడుతూ బోధనేతర సిబ్బందికి ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని అందించడానికి కళాశాల విద్యాశాఖ సిద్ధంగా ఉందన్నారు. ఈ శిక్షణలో ఎక్స్‌ట్రీమ్ ఇన్‌ఫార్మాటిక్స్ డైరెక్టర్ కె.నాగేంధర్ ఆధ్వర్యంలో అనేక విషయాలను ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.సతీష్, స్టాఫ్‌క్లబ్ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు భిక్షపతి, వరప్రసాద్, రాజు, మల్లారెడ్డి, ప్రేమ్‌చంద్, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న డాక్టర్ కె.రామకృష్ణ

## ఎస్సారార్‌లో కార్గిల్ విజయ్ దివస్

ఎస్సారార్ కళాశాలలో శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 1999లో కార్గిల్‌లో మన సైనికులు పోరాడి విజయం సాధించారని, భారత జవాన్ల పోరాటాన్ని కొనియాడారు. ప్రతి ఎన్‌సీసీ కేడెట్ భద్రతాదళాల్లో చేరి దేశానికి సేవచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు బాలరాజు, పర్లపల్లి రాజు, సీనియర్ కెడెట్లు గంగాధర్, యోగేశ్వర్, శివ, మమత, కీర్తన, స్ఫూర్తి తదితరులు పాల్గొన్నారు.